# సివిల్స్‌లో సత్తా చాటిన ఉమ్మడి జిల్లా విద్యార్థులు

- ఐఏఎస్ సాధించిన జాదవ్ సాయి చైతన్య
- యూపీఎస్సీలో రాంటెంకీ సుధాకర్
- అభినందించిన గ్రామస్తులు, నేతలు..



8

ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం । 23 ఏప్రిల్ 2025 । ■ 8 పేజీలు

# మళ్లీ వాళ్లే..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి





మళ్లీ వాళ్లే. తామేంటో మరోసారి నిరూపించుకున్నారు. పైచేయి సాధించి సత్తా చాటారు. తామంటే అంత ఆశామాషి కాదని అమ్మాయిలు తేల్చారు. యేటా వెలువడిన ఫలితాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఇంటర్ పరీక్షల ఫలితాల్లో బాలికలే అగ్రస్థానంలో నిలిచారు. మంగళవారం ఇంటర్ బోర్డు ప్రకటించిన మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో ప్రభంజనం సృష్టించి శభాష్ అనిపిం చుకున్నారు. బాలికలు 78 శాతం.. బాలుర 62 శాతం పర్సంటేజీతో ఔరా అనిపించారు. ఈ సారి ఆదిలాబాద్ జిల్లా గత యేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించి 12వ స్థానంలో నిలిచింది. కాగా, ఈ నెల 30వ తేదీ వరకు రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు బోర్డు అనుమతించింది. అలాగే మే22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు కూడా ఇంటర్ బోర్డు ప్రకటించింది.

6లో

- ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి..
- జిల్లాలో బాలికలు 78 శాతం.. బాలుర 62 శాతం ఉత్తీర్ణత
- 12వ స్థానంలో నిలిచిన ఆదిలాబాద్
- ఫలితాల్లో కాస్త మెరుగుపడిన స్థానం
- ఫలితాలు ప్రకటించిన ఇంటర్ బోర్డు..
- 30 వరకు రీకౌంటింగ్,
- రీ వెరిఫికేషన్‌కు అవకాశం..
- మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు.. ఉత్తర్వులు జారీ
- పరీక్షల్లో ఫెయిలైన, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు మానసిక ఆందోళనకు గురయ్యే వారికి 14416 నెంబర్ కాల్ కౌన్సెలింగ్‌కు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు





8

# నాణ్యమైన భోజనం అందించాలి

- చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించే ఆహారంలో అలసత్వం వహించొద్దు
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- సారంగాపూర్‌లో పర్యటన..

ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అధికా రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమి షన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళ వారం ఆయన సభ్యులతో కలసి జిల్లాలో పర్యటించారు. సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన బృందంతో కలిసి తనిఖీ చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

జైనథ్ మండలంలో జొన్న సాగు చేసిన రైతులు పంటను మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్, బేల మార్కెట్ యార్డులో మంగళవారం జొన్నల కొనుగోలు కేంద్రా న్ని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి ప్రారంభించారు.



# అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి



8

- నూతన చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది..
- భూభారతిపై అవగాహన అవసరం
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రభుత్వం రైతుల భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేసిందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం బోథ్ మండలంలోని ధన్నూర్ (బి) గ్రామంలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు.




## విద్యార్థినులు, టీచర్లను లైంగికంగా వేధించిన కీచక టీచర్ అరెస్ట్

- షీ టీం ఫిర్యాదుతో కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ
- కళాశాల విద్యార్థులకు అవగాహన..

మావల ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఓ కీచక ఉపాధ్యాయుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం.. మావల ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ టీచర్‌గా పని చేస్తున్న గుండి శ్రీనివాస్‌ను షీ టీం బృందం ఫిర్యాదు చేయడంతో అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

8




## ప్రతి రైతుకు భూభారతి నూతన
# ఆర్ఓఆర్ చట్టాన్ని వివరించాలి

**వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
భూ సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను ప్రతి రైతుకు వివరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణశాఖ అధికారులతో భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పైలట్ మండలాలలో రెవెన్యూ సద స్సులు, అవగాహన సదస్సుల నిర్వహణ, పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మిగతా గ్రామాలలో అర్హుల జాబితా రూపకల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలో మొదటగా నారాయణపేట, ఖమ్మం, కామారెడ్డి, ములుగు జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున నాలుగు మండ లాలను ఎంపిక చేయడం జరిగిందని, ఆయా మండలాల లోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అంశాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందులో పరిష్కరించడానికి వీలు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇతర జిల్లాలలో భూభారతి నూతన ఆర్జేఆర్ చట్టం లోని అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను వివరించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన జాబితాను గెజిటెడ్ అధికారులతో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాలని, జాబితాలో అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్జేఆర్ చట్టం లోని హక్కులు, అంశాలపై జిల్లాలోని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించి, ఆ ప్రకారంగా అవగాహన సద స్సులు నిర్వహించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు చట్టంలోని అంశాలు, హక్కులు వివరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల 30వ తేదీలోగా అవగాహన సదస్సుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో పైలెట్ గ్రామాలలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మిగతా గ్రామాలలో అర్హులైన వారి జాబితా రూపకల్పనకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, హౌసింగ్ పి.డి. బన్సీలాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బంది కలగకుండా
# ధాన్యం కొనుగోలు చేయాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
పండించిన పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతన్నలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మార్కుఫెడ్ మరియు పిఎస్ఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అధికారులు కొనుగోలు చేపట్టాలని అలాగే పక్క రాష్ట్రాల నుంచి మరియు వ్యాపారస్తుల నుంచి వచ్చే సరుకులను కొనుగోలు చేయవద్దని రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర 33 71 రూపాయి చెల్లించడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సరిత కోటేష్ మార్కెట్ కార్యదర్శి ఆస్మా సుల్తానా, పిఎసిఎస్ చైర్మన్ ఆన్ రెడ్డి నారాయణరెడ్డి, పిఎసిఎస్ సెక్రెటరీ రాథోడ్ ఈశ్వర్,మాజీ మండలాధ్యక్షుడు నిమ్మల ప్రీతం రెడ్డి మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి తోపాటు టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అంబలి పంపిణీ అభినందనీయం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకుడు దేవార వినోద్ స్వామి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి పంపిణీ కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ రామ్మోహన్ ఎస్.ఐ చంద్ర శేఖర్ తో కలసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి నుండి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ సంవత్సరం అంబలి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దేవర వినోద్ మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు అంబలి పంపిణీ కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోడెమ్ తిరు పతి



గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహ ల్య దేవి, మాజీ జడ్పీటీసీ వేముర్ల సంతోష్, మోడెమ్ సుదర్శన్ గౌడ్, లావుడే రమేష్, దుర్గం దేవాజి, పెసరు మధునయ్య, కుందారపు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు




**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
జైనథ్ మండలంలో జొన్న సాగు చేసిన రైతులు పంటను మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్, బేల మార్కెట్ యార్డులో మంగళవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి ప్రారంభించారు. క్వింటా రూ. 3,371 క్వింటాలు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ప్రారంభంలో ప్రతి ఎకరానికి 14 క్వింటాళ్ల కొనుగోలు అనుమతిని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ముందుగా పూజలు నిర్వహించి జొన్నల కొనుగోలును వారు ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు కల్పిస్తూ, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ ద్వారా గత సీజన్లో 25 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశామన్నారు. జొన్నల కొనుగోళ్లపై పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దళారులను ఆ శ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## డీజే నిర్వాహకులు
# నిబంధనలు పాటించాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
డీజే నిర్వాహకులు సుప్రీం కోర్టు సూచించిన నిబంధనలు పాటించాలని ఎస్సై తిరుపతి సూచించారు. మంగళవారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ డీజే నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు డీజే నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని రాత్రి 10: 00 దాటిన తర్వాత డీజేలను వాడవద్దని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసుల నమోదుతో పాటు డీజేను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కొంత మంది ఉద్దేశ్యపూర్వంగా అధిక శద్ధం చేస్తూ డీజేలను పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటివారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# దేశీదారు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

**ఇచ్చోడ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రకు చెందిన దేశీదారు లిక్కర్‌ను ఆమ్ముతున్నట్టు కచ్చితమైన సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం... సొనల మండలంలోని గుర్రల తండా గ్రామంలో కొందరు వ్యక్తులు మహారాష్ట్ర నుండి అక్రమంగా దేశిదారులు తరలించి విక్రయిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం దాడి చేయగా చౌహాన్ సంజీవ్, చౌహాన్ కల్పన అనే ఇద్దరు మహారాష్ట్రకి చెందిన దేశీదారు అమ్ముతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి సుమారు 105 దేశీదారు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్టు చేసినట్టు తెలిపారు.దాడులలో ఎక్సైజ్ ఎస్సై విజయలక్ష్మి, సిబ్బంది బాపురావు, కార్తీక్, మౌనిక, అరుణ పాల్గొన్నారు.



# భూభారతితో భూ వివాదాలకు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం పెంబి, దస్తురాబాద్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన అవగాహనా సదస్సుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని చెప్పారు. భూముల హక్కుల భద్రతతో పాటు వివాదాల వేగవంత పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటోందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల క్రమబద్ధీకరణ, భూముల మ్యాపింగ్, భూధార్ కార్డుల పంపిణీ వంటి అంశాల్లో రైతులకు మేలు కలగనుందని వివరించారు. ధరణి పోర్టల్‌లో లేని భూ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ వివాదాల విషయంలో ఉచిత న్యాయసహాయం, అప్పీల్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్లు లక్ష్మణ్, సర్ఫరాజ్, వ్యవసాయ శాఖాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





## ఉద్యమకారుల త్యాగాలు వెలకట్టలేనివి

బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
ఉద్యమకారుల త్యాగాలు వెలకట్టలేని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లో 50 ఏళ్ల ప్రయాణం ఒక ప్రస్థానం అనే పుస్తకాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆవిష్కరించారు. గతంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో సిపిఐ (ఎంఎల్)పనిభక్షిలో పని చేసిన రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కంది రాజరత్నాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కంది రాజరత్నాన్ని, కంది రాజనర్సక్కలను సన్మానించారు. ఈ పుస్తకం చదివితే గొప్ప పోరాట యోధుడు కనిపించారని చెప్పుకొచ్చారు. గతంలో మేమంతా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉదుమంలో కలిసి చేసినట్లు పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ కార్మిక ఉద్యమం, విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం వంటి మూడు ఉద్యమాల్లో తను పని చేసినట్లు తెలిపారు. అలాగే మూడు ఉద్యమాల్లో జైలుకు సైతం వెళ్లారని అన్నారు. ఓ సాదారణ కూలి నుండి క్యాబినేట్ మంత్రిగా తన ప్రస్థానం మొదలైనదని చెప్పుకొచ్చారు. ఈ పుస్తకం ద్వారా కొంతమంది నాయకులు ప్రేరణగా ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విలేరి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



బెల్లంపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
నెన్నెల మండలానికి చెందిన ఓ దినపత్రిక విలేకరి వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. టియుడబ్ల్యూజె (ఐజేయు) మంచిర్యాల జిల్లా కమిటీ, మృతుని కుటుంబానికి మంగళశారం రూ.34 500 ఆర్థిక సాయం అందించారు. దివంగత వెంకటేశ్వర్లు స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డేగ సత్యం, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ,సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజులు హాజరై వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులకు రూ.34,500 అందజేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు

మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జనరల్ 54.48 శాతంతో 26వ ర్యాంకు, ఒకేషనల్ 61.68 శాతంతో 14వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 67.85 శాతంతో 21వ ర్యాంకు, ఒకేషనల్ 77.13 శాతంతో 9వ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు.

# భూభారతితో రైతులకు మేలు : కలెక్టర్ కుమార్ దీపక్



చెన్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి, భీమారం మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, భీమారం తహశిల్దార్ సదానందం, కోటపల్లి తహాశిల్దార్ రాఘవేందర్‌లతో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చట్టంలోని ప్రతి అంశాన్ని, ప్రతి హక్కును రైతులు పూర్తిగా తెలుసుకోవాలని, హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, కోటపల్లి ఎంపీడీవో లక్ష్మయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోడు రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

### సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



చింతలమానేపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
చింతలమానేపల్లి మండలంలోని బాలాజీఅనుకోడ రైతు వేదికలో ఈ రోజు చింతలమానేపల్లి మరియు బెజ్జూర్ మండలాలకు సంబంధించిన 189 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. చింతలమానేపల్లి మండలానికి చెందిన మూడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత సంవత్సరం సాగు చేసుకున్న పోడు భూములను ఈ సంవత్సరం కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై మంత్రులు సీతక్క మరియు కొండా సురేఖ హామీ ఇచ్చారని తెలిపారు. గూడెం గ్రామంలో కొత్తగా 33 కె.వి సబ్ స్టేషన్ మంజూరు చేయించానని, గూడెం పరిసర ప్రాంతాలు మరియు బెజ్జూర్ మండలంలోని కొన్ని గ్రామాలు విద్యుత్ సమస్య నుండి ఉపశమనం పొందుతాయని తెలిపారు. కౌటాల 133 కెవి సబ్ స్టేషన్లో చార్జింగ్ జరుగుతుందని, రెండు మూడు రోజుల్లో అనుసంధానం చేస్తారని తెలిపారు. గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్లు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కింద చాలావరకు పూర్తయ్యాయని, ఇంకొన్ని ప్రతిపాదనలు పంపించామని తెలియజేశారు. అలాగే చింతలమానేపల్లి మరియు బెజ్జూర్ మండలాలకు సంబంధించిన కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వోలు షరీఫ్, భూమేశ్వర్, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎస్ఐ నరేష్, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ విజయ్, భాజపా మండల అధ్యక్షులు డోకే రాము, జాడి తిరుపతి, కుంచాల విజయ్, మాజీ జడ్పీటిసి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోమటి చేనులో కార్డెన్ సెర్చ్

కాసిపేట, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
కాసిపేట మండలం కోమటి చేను గ్రామంలో మంగళవారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీసు బలగాలతో ఉదయం 6 గంటలకు ఆ గ్రామాన్ని ఆకస్మికంగా చుట్టుముట్టారు. ప్రతి ఇంటిని నిర్బంధంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పదమైన వ్యక్తులు ఎవరైనా వస్తున్నారా? అని ఆరా తీశారు. ఇలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 26 వెహికల్స్, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని రెండు వాహనాలను సీజ్ చేశారు. కాసిపేట, మందమర్రి, రామకృష్ణాపూర్, దేవపూర్ ఎస్ఐ లు, పోలీసు బలగాలతో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డెన్ అండ్ సెర్చ్) గ్రామీణ ప్రాంతంలో ఒక్కసారిగా అలజడి రేకెత్తించింది. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా! అపరచిత వ్యక్తులకి ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా..? అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్, గుర్తింపు కార్డ్ పరిశీలించారు. స్థానికుల ద్విచక్ర వాహనాలు, ఆటోల ఆర్సి, ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లు చెక్ చేశారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని ట్రాఫిక్ నిబంధన లను గురించి వివరించారు. కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న దుర్గం సూర్య ప్రకాష్, రామటెంకి అర్జున్ లను పట్టుకున్నారు. వారి పైన ఎక్సైజ్ కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, కాసిపేట, దేవాపూర్, రామకృష్ణాపూర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 30 రోజులపాటు నిర్మల్‌లో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్

### పోస్టర్లను ఆవిష్కరించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ - 2025 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా, విద్యార్థులు క్రీడల్లో శిక్షణను పొందాలన్న ఉద్దేశంతో, సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరం మే నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపు లో భాగంగా అనేకరకాల ఇండోర్, ఔట్ డోర్ ఆటల్లో విద్యార్థులకు శిక్షణను ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డిఈఓ రామారావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణలో 30శాతం రాయితీ

### నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్

నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)
ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారిలో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించిదన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలన్నారు. ఏప్రిల్ 30 వ తేదీతో ఈ రాయితీ అవకాశం ముగుస్తుందన్నారు. దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రుసుములు చెల్లించాలన్నారు.






### భూ భారతి, రాజీవ్‌యువ వికాసం పథకాలపై

# సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష

### భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించాలి - కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** జిల్లాలో భూ భారతి చట్టం మండలాల్లో జరుగుతున్న అవగాహన సదస్సులలో రైతులు, రైతు అసోసియేషన్, సిటిజన్స్, ప్రజాప్రతినిధులు అందరూ సదస్సులో పాల్గొనేలా చూడాలని, భూ భారతి పోర్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, అవగాహన సదస్సులో రైతుల సమస్యలు, సందేహాలను నివృత్తి చేయాలని, ఫిర్యాదులను స్వీకరించాలని ప్రతీ సదస్సులో ఎన్ని గ్రీవెన్స్ వచ్చాయో మినిట్ టూ మినిట్ తయారు చేయాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఒక్కొక్క మండలం లో రెవెన్యు గ్రామంగా గుర్తించి భూ భారతి చట్టం పూర్తిగా అమలయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన వారికి వర్క్ షాప్ హైదారాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బెస్మెట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుని అకౌంట్ లో ప్రతి సోమవారం డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం నుండి సోమవారం వరకు వారంలో ఎంత మంది లబ్ధిదారులు బెస్మిట్ పూర్తి చేసుకుంటారో ఆన్ లైన్‌లో అప్ లోడ్ అయిన వారికి వెంటనే సోమవారం మధ్యాహ్నంలోగా లక్ష రూపాయలు వారి అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు రెవెన్యు, గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ భారతి, హౌసింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ భారతి చట్టంపై పూర్తి అవగాహన ప్రజల్లో కల్పించాలని అన్నారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డీవో వినోద్ కుమార్, సీఈఓ జితేందర్, సంభందిత అధికారులు, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.






## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** చింతలమానేపల్లి మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.35 లక్షల అంచనాలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లకు మరియు సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో నిర్మల్‌కు 20వ స్థానం

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** ఇంటర్ ఫలితాల్లో నిర్మల్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో 20వ స్థానం దక్కినట్టు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పరశురాం నాయక్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో మొత్తం 52 11 మంది విద్యార్థులకు గాను 36 93 మంది ఉత్తీర్ణత సాధించగా ప్రథమ సంవత్సరంలో 54 83 విద్యార్థులకు గాను 32 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని పలు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు తెలిపారు.



## భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబరి గంగాధర్ అన్నారు. మంగళవారం నిర్మల్ మండలంలోని ముజుకి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూభారతి గ్రామసభను నిర్వహించి మాట్లాడారు. గతంలో అమలు చేసిన ధరణి కారణంగా చాలా గ్రామాల్లో భూ వివాదాలు ఏర్పడి రైతులు ఇబ్బంది గురయ్యారని రైతులకు పక్కాగా భూ సమాచారాన్ని అందించి ఇచ్చేందుకు భూభారతి అమలు అవుతుందని దాన్ని



సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేరమెరి మండలంలో నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. కెరమేరీ మండలం పార్ది విలేజ్‌లో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు పార్ది లోని ఒక ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన మడవి . షామ్రావు ఇతని ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత డ్రై గంజాయి 750 గ్రాములు సుమారు విలువ 25,000/- లభ్యమయ్యాయి. సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి కెరమెరి, ఆసిఫాబాద్ లోని పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు. గంజాయినీ మరియు నిందితున్ని కెరమెరి పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు. ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. విక్రమ్, పీసీలు సంజీవ్, దేవేందర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### పరీక్ష కేంద్రాన్ని యధావిధిగా

## కొనసాగించాలని వినతి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** బేల మండల కేంద్రంలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని కొనసాగించాలని ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు కోరారు. మంగళవారం బేలకు వచ్చిన ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. కాకతీయ యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని ఎంపీ, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏబీవీపీ నాయకులు మాడవార్ హరీశ్ రెడ్డి, శ్రీకాంత్, పవన్ రెడ్డి, సాయి రెడ్డి ఉన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు

## పాల్పడితే కఠిన చర్యలు

### రౌడీయిజం చేస్తున్న నలుగురిపై కేసు నమోదు, ముగ్గురి అరెస్ట్.. పరారీలో మరొకరు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మండలం పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రౌడీయిజం నిర్వహిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. సయ్యద్ యాసిన్ ఏజనాబ్, ముబారక్‌లపై కేసు నమోదు చేయాలని తెలిపారు. హబీబ్, సర్దార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ నలుగురిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేసిన ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఇంటర్ ఫలితాల్లో గురుకుల బాలికల విజయకేతనం



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** మున్సిపాలిటీలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినులు విజయదుందుభి మోగించినట్టుగా కళాశాల ప్రిన్సిపల్ కె రమా కళ్యాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రమా కళ్యాణి మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 35 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా 30 మంది ఉత్తీర్ణులై.... 86%, బైపిసి గ్రూపు నుండి 34 మంది హాజరు కాగా 30 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులై 88%, ఒకేషనల్ విభాగంలో 29 మంది బాలికలు హాజరు కాగా 29 మంది బాలికలు ఉత్తీర్ణులై 100% ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 37 గురు బాలికలు హాజరుకాగా 37 గురు ఉత్తీర్ణులై 100%, బైపిసి గ్రూపులో.. 37 గురు బాలికలు హాజరుకాగా... 35 గురు ఉత్తీర్ణులై.... 94%, ఒకేషనల్ విభాగంలో 24 మంది బాలికలు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణులై.. 96% ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో కళాశాల టాపర్ గా కుమారి ప్రజ్ఞ 468/470 మార్కులు సాధించగా, బైపిసి గ్రూప్ కళాశాల టాపర్ గా కుమారి డి ప్రహస్య 428/440 మార్కులతో, ఒకేషనల్ విభాగం లో.. కళాశాల టాపర్ గా కుమారి శ్రీ వర్ష 493/500 మార్కులతో ఎంపీసీ గ్రూప్ కళాశాల టాపర్‌గా అస్మిత 994/1000 మార్కులతో విజయ కేతనం ఎగరవేశారు అని తెలిపారు. రెండవ సంవత్సరము బైపిసి గ్రూప్ కళాశాల టాపర్‌గా కె. అక్షిత 991/1000 మార్కులతో, ఒకేషనల్ విభాగంలో కళాశాల టాపర్ గా. సిహెచ్. అక్షయ 987/1000 మార్కులతో విజయకేతనం ఎగరవేశారని తెలియజేశారు.



## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**ఇచ్చోడ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మంగళవారం సామూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ఆడేగాం గ్రామంలో గల పాడి పశువులు, గేదలకు టీకాలు వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్,పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్, దేవరావుతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థు ప్రతిభ



**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని రాజీవ్‌నగర్ మోడల్ స్కూల్ విద్యార్థినీలు ఇంటర్ వార్షిక ఫలితాలలో మంచి ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న వెల్లడించారు. పి రిశ్విత ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 465 మార్కులతో జిల్లా స్థాయి ర్యాంకు సాధించి ప్రైవేటు కళాశాలలకు ధీటుగా నిలిచింది. మంచర్ల సుస్మిత సీఈసీలో 480 మార్కులు, డీ హన్షిక బైపీసీలో 418 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండలం పలు గ్రామాల్లో మహిళ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి మాట్లాడుతూ.. మహిళల హక్కులు, చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్స్ పై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ కోటేశ్వర్, నిఖిలేశ్వర్ పాల్గొన్నారు.

## నేడు బీసీ కులాల సమావేశం

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీల ఐక్యత బీసీ భవన్ ఏర్పాటు కోసం బీసీ మహనీయుల విగ్రహాల ఏర్పాటు కోసం బుధవారం జిల్లా కేంద్రంలో బీసీల సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం నాయకుల అమరవీని నర్సాపూర్ మనోజ్ కుమార్ యాదవ్ తెలిపారు. పట్టణంలోని పెన్షన్ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి బీసీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికి లేదు

**అంబేద్కర్‌ను అవమానపరిచింది కాంగ్రెస్సే**
**తిమ్మాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో గావ్‌చలో అభియాన్**
**దళితవాడలో భోజనం చేసిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్**

**ముథోల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని, సూర్య చంద్రులు ఉన్నంతవరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మన దేశంలో అమలవుతుందని ఎమ్మెల్యే పవార్ రామ రావ్ పటేల్ అన్నారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దళితవాడలో భోజనం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ను అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీపై దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పంచ తీర్థాల పేరుతో అంబేద్కర్ స్మారకార్థం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేపడుతుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి సత్కరించిన ఘనత బిజెపిదేనన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల జిల్లా కన్వీనర్ సాంప్లీ రమేష్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, నాయకులు పండిత్ రావ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ సాయినాథ్, కో కన్వీనర్ దేవదాస్, మాజీ ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచ్ రమేష్, పెండ్ పెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,బూత్ ఇన్చార్జిలు రామరావ్, దుబాయ్ శీను, నాయకులు చందర్ పటేల్, భోజరాం పటేల్, నాగన్న, సాయి, ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు, తిమ్మాపూర్ గ్రామస్తులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి




**- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి..**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
పేదల సొంతింటి కలను సాకారం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన సచివాలయం నుంచి సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే, తక్షణమే తొలగించాలని తెలిపారు. బేస్మెంట్ దశ పూర్తిచేసిన లబ్ధిదారులకు మొదటి విడత కింద లక్ష రూపాయలు ఇప్పటికే విడుదల చేసినట్టు తెలిపారు. సామాగ్రి ధరలు కృత్రిమంగా పెరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇసుక కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పట్టణాల్లో జీ౦3 మోడల్ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులను తాత్కాలికంగా నియమించి శిక్షణనందిస్తున్నట్టు వెల్లడించారు. భూ భారతి చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో వర్క్‌షాపులు నిర్వహించాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ రాయితీ గడువు మరలా పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహనా సదస్సుల వివరాలు, మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని మంత్రి, సీఎస్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌కి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు మంగళవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలిసేందుకు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమరి సూరిబాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో తలెత్తిన అవకతవకలు, గందరగోళ పరిస్థితులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వివరించారు. ఇంకా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులను ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారులు ఎంపిక కోసం ఆయా వార్డుల్లో ఏర్పాటుచేసిన వార్డు కమిటీలే కీలక భూమిక పోషిస్తాయని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. వార్డు కమిటీల పర్యవేక్షణ కోసం నెలకొల్పిన 11 మంది సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపికలో వార్డ్ కమిటీలే లేదే పూర్తి బాధ్యత తెలిపారు. ఇక బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత కార్యక్రమాల వ్యవహారాలు, ప్రభుత్వ కార్యక్రమాలు సైతం బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముచ్చల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమరిసూరి బాబులకి అప్పగించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గెల్లి జయరాం, సిలివేరు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నయీం, సీనియర్ నాయకులు ధీకొండ రాజలింగు, గెల్లి రాజలింగు, యూత్ కాంగ్రెస్ నాయకులు సన్నీ బాబు, అన్ని విభాగాల నాయకులు ఉన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల సమ్మె కొనసాగింపు**

**ముథోల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల నిరవధిక సమ్మెలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలకు సంబంధించి జీవో 21ని ఉపసంహరించుకొని కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాము. విశ్వవిద్యాలయంలో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నమని, విశ్వవిద్యాలయ స్థాపన నుండి దాదాపుగా 17 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయానికి సేవలందిస్తున్నామని, తమ సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని అధికారులు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి, రజిత, శ్రీకాంత్, ఏ విజయకుమార్, ప్రభాకర్ రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**ముథోల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బోరేగావ్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిస్టిక్ కోపరేషన్ ఆఫీసర్ పాపయ్య సందర్శించారు. వరి కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండటంతో వాటిని పరిశీలించారు. రైస్ మిల్ యజమాన్యంతో మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు బుధవారం రోజు తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపించినట్లు వెల్లడించారు. రైస్ మిల్లర్ ట్యాగ్ కోసం వేచి చూస్తున్నామని చెప్పారు. రైతులకు మేలు చేకూర్చలన ఉద్దేశంతో రైతు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈయనతో పాటు సీఈవో సాయి రెడ్డి ఉన్నారు.






## రాజ్యాంగాన్ని కాపాడుదాం

**దండేపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుదాం నినాదంతో మంగళవారం దండేపల్లి మండలలోని చింతపల్లి తానిమడుగు నేల్కివెంకటాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు ఈ కార్యక్రమంలో అర్జీ పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్ కో ఆర్డినేటర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలో సాధారణ ఫలితాలు

**ఇచ్చోడ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాధారణ ఫలితాలు వచ్చాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో190 విద్యార్థుల గాను 95 మందిది50% విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు, ద్వితీయ సంవత్సరం లో 227 విద్యార్థులకుగాను1 57 మంది 67. 17% విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

**బెజ్జూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిబంధనలు పారదర్శకంగా ఎంపిక చేయాలని ఎంఎ డీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్లపై కమిటీ సభ్యులకు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిర ఇళ్లను నిర్మిస్తుందని, ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల డబ్బులు దశలవారీగా చెల్లిస్తామని, అవినీతి అక్రమాలను సహించమన్నారు.

## అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

బీడీ కార్మికులను ఇబ్బంది పెట్టిన అటవీ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినే టర్ మొహమ్మద్ ముబీన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బీర్సాయి పెట్ రేంజ్ ఆఫీస్ ముందు ధర్నా చేశారు

## పౌష్టికాహారం తీసుకోవాలి

**బెజ్జూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

గర్భిణులు, బాలింతలు పిల్లలు పౌష్టికాహారం తీసు కోవాలని సిర్పూర్ సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం గుండ్లపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషకపక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు, పిల్లల బరువు, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. రక్తహీనతపై తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## జనజీవనంలోకి రండి..

**కోటపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

వనం వీడి జనంలోకి రావాలని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. మంగళవారం పారుపల్లి గ్రామనికి చెందిన మావోయిస్టు సెంట్రల్ జోన్ డివిజన్ కమిటీ సెక్రెటరీ అండర్ గ్రౌండ్ కేడర్ కలిగిన మావోయిస్టు అగ్రనేత లచ్చన్న కుటుంబ సభ్యులను కలసి యోగక్షేమాలను సీఐ సుధాకర్ ఎస్ఐ రాజేందర్ అడిగి తెలుసుకొని వారికీ నిత్యావసర సరుకులు అందజేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ లచ్చన్నను ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి..



- బాలికలు 78 శాతం.. బాలుర 62 శాతం ఉత్తీర్ణత
- ఫలితాల్లో కాస్త మెరుగుపడిన జిల్లా స్థానం
- ప్రభంజనం సృష్టించిన ప్రభుత్వ కళాశాలలు..
- 30 వరకు రీకౌంటింగ్,
- రీ వెరిఫికేషన్‌కు అవకాశం..
- మే 22 నుంచి అడ్వాన్డ్ సప్లిమెంటరీ పరీక్షలు..

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఇంటర్ ఫలితాలు విడుదల చేయగా.. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో జిల్లా స్థానం గత ఏడాది కంటే ఒకస్థానం మెరుగుపడింది. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 9,106 మంది పరీక్షలు వ్రాయగా 4,967 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఇంటర్ ఫస్టియర్లో 54.55 శాతం నమోదైంది. సెకండి యర్లో 8,890 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 6,291 మంది విద్యార్థులు పాసయ్యారు. దీంతో జిల్లాలో సెకండియర్ విద్యార్థుల ఉత్తీర్ణత 70.76 శాతం సాధించినట్లు డీఐఈఓ గణేష్ జాదవ్ తెలిపారు. గతేడాది కంటే పాస్ పర్సంటేజీ పెరిగిందని, రాష్ట్రస్థాయిలో గత ఏడాది వెలువడిన ఫలితాలలో జిల్లా 13వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది ఒక స్థానం మెరుగుపర చుకొని 12వ స్థానంలో నిలిచిందని తెలిపారు. బాలికలదే పైచేయి ఈ ఏడాది ఫలితాల్లో అమ్మాయిలదే పై చేయి అయింది. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 4,652 బాలి కలకు గాను 3057 మంది, అదేవి ధంగా రెండవ సంవత్సరం విద్యార్థు లలో 4,650 మందికి గాను 3,642 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించి వరుసగా మరోసారి పై చేయి సాధిం చారని గణేష్ జాదవ్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్లో బాలికలు 65.71 శాతం, ఇంటర్ సెకండియర్ 78.32 శాతం ఉత్తీర్ణత సాధించారని వెల్లడిం చారు. మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెం టరీ పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పాసైన విద్యార్థులకు డీఐఈఓ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. కాగా, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలకు జిల్లాలో మొత్తం 17,996 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

**ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు విడుదల..**




ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి విద్యార్థులు నేటి నుంచి ఈనెల 30 వరకు ఫీజు చెల్లించేలా ఇంటర్ బోర్డు అవకాశం కల్పించింది. ఈనెల 23 నుంచి 30 వరకు రీకౌంటింగ్‌కు రూ.100, రీ వెరిఫికేషన్ కోసం రూ.600 ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. జూన్ 3 నుంచి 6 వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు తమ కాలేజ్ లాగిన్ నుంచి షాట్ మెమో డౌన్లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు ఏమైనా సందేహాలుంటే helpdesk-ie-telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది. పరీక్షల్లో ఫెయిలైన లేదా తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు మానసిక ఆందోళనకు గురయ్యే వాళ్లకి 14416 నంబర్‌కి కాల్ కౌన్సెలింగ్ తీసుకునేలా ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసింది.

# భూగర్భ జలాలు పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేద్దాం




**ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో భూగర్భజలమట్టం పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, భూగర్భ జల శాఖ, మిషన్ భగీరథ ఇంజనీర్లు, ప్రజారోగ్య శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, నీటి పారుదల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయితీ శాఖ అధికారులతో కూడిన పర్యవేక్షక కమిటీ సమావేశంలో నీటి వినియోగం, నీటి పొదుపు, భూగర్భ నీటిమట్టం తరిగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో భూగర్భ నీటి మట్టాన్ని పెంపొందించేందుకు పర్యవేక్షక కమిటీ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీరు, తాగునీరు పొదుపుగా వినియోగించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో వాల్టా చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చేతిపంపులు, బావులు, సాగునీటి చెరువులు, ప్రాజెక్టులు, వ్యవసాయ పంపుసెట్ల పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో నూతన గృహాల నిర్మాణాలకు అనుమతి కోరేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, నీటిపారుదల శాఖ అధికారులు ప్రభాకర్, గుణవంత్ రావు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న నలుగురు అరెస్టు

**జన్నారం, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ వివరాలు తెలిపారు. ఇందనపల్లి చెక్ పోస్ట్ వద్ద జన్నారం ఎస్సై గుండేటి రాజవర్ధన్, సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వ హిస్తుండగా, అనుమానాస్పదంగా బైక్ పై గాంధీన గర్కు చెందిన ఎనగందుల వినయ్, జునోజు రాజేష్, సయ్యద్ సమీర్, రేండ్లగూడ గ్రామానికి చెందిన ఆకుల బాలాజీలు రావడంతో వారిని విచారించగా గారి వారి వద్ద ఒక కిలో 20 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటార్ సైకిళ్ళు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరిం చారు. కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి ప్రాంతానికి చెందిన వ్యక్తి వద్ద 5 వేల రూపాయ లకు కిలో పావు గంజాయి కొని జన్నారం మండ లం, చుట్టూ ప్రక్కల గ్రామాలలో అవసరం ఉన్న వారికి ఎక్కువ రేట్ కి అమ్ముటకు రవాణా చేయు చుండగా నిందితులను పట్టుకున్న జన్నారం ఎస్ఐ గుండేటి రాజవర్ధన్, హెడ్ కానిస్టేబుళ్లు తుకారాం, ఎండి గౌస్, కానిస్టేబుళ్లు సురేష్, మల్లేష్, శ్రీను, సంతోష్, వెంకటేష్‌ను డీసీపీ అభినందించారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్ష్మి నరేందర్ పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో దరఖాస్తుల ఆహ్వానం

**కన్నెపల్లి, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపు అడ్మిషన్లు ఏప్రిల్ 24 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని స్పెషల్ ఆఫీసర్ పద్మ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ బైపీసీలో 40 మంది విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నామని.. వీరితోపాటు ఆరవ తరగతిలో మరో 40 మంది విద్యార్థులకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని.. మండలంలోని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన బాలికలంతా అర్హులని ఆమె తెలిపారు.



## పిల్లలకు నాణ్యమైన పోషాకాహారం అందించాలి

### జిల్లా సంక్షేమాధికారి రాజేశ్వరి

**మంచిర్యాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమాధికారి రాజేశ్వరి అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని అశోక్ రోడ్ మేర భవన్‌లో జరిగిన సెక్టార్ లెవల్ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలతో పాటు చిన్నారులు ప్రభుత్వం అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం జరిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జిల్లా సమన్వయకర్త సౌజన్య, పోషణ్ అభియాన్ ఇంఛార్జీ రజిత, శ్యామల, సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు, పశువుల కొట్టం దగ్ధం

**సిరికొండ, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఫకీర్ నాయక్ తండాలో మంగళ వారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో గమనించిన స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ ముందుగా గ్రామస్తులు ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ వచ్చేలోపు ఇల్లు, పశువుల కొట్టం పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాదంలో దాదాపు లక్షకు పైగానే ఆస్తి నష్టం జరిగింది. ఘటనా స్థలాన్ని తహశీల్దార్ తుకారాం, ఎస్సై శివరాం, రెవిన్యూ అధికారులు గణేష్, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లచ్చిరం, సంజీవ్ సందర్శించారు.

# మరో కొత్త అవతారమెత్తిన అనసూయ..



యాంకర్ అనసూయ సోషల్ మీడియాలో మరో లేటెస్ట్ ఫొటో షూట్ షేర్ చేసింది. ట్రెడిషనల్ కమ్ వెస్టర్న్ అవుట్ ఫిట్ స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు మీరు కూడా చూసేయండి. తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో గ్లామర్ షో చేస్తుంటుంది నటి అనసూయ. తాజాగా ట్రెడిషనల్ కమ్ వెస్టర్న్ అవుట్ ఫిట్ స్టన్నింగ్ ఫోజులిచ్చింది ఈ బ్యూటీ. మల్టీ కలర్ లంగా, దానిపైన షర్ట్.. వాటికి కాంట్రాస్ట్ గా షూ ధరించి కొత్త స్టైల్లో ముస్తాబైంది. బుల్లితెర పై స్టార్ యాంకర్ గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ ఓ వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు షోలతో బిజీగా ఉంది. 'రంగస్థలం' సినిమాతో నటిగా ఫుల్ క్రేజ్ దక్కించుకున్న అనసూయ ప్రస్తుతం కిర్రాక్ బాయ్స్ కిలాడీ లేడీస్ షో జడ్జ్ గా వ్యవహరిస్తుంది.



# కొంపముంచిన ఖలేజా..

సినిమా ఇండస్ట్రీలో టైటిల్స్, స్టోరీల విషయంలో కాపీ రైట్ వివాదాలు తరచూ వినిపిస్తూనే ఉంటాయి. ఒకరు రిజిస్టర్ చేసుకున్న టైటిల్ ని మరొకరు వాడుకున్నారని కోర్టును ఆశ్రయిస్తుంటారు. ఇప్పుడు ఇదంతా ఎందుకు చెబుతున్నారు అని అనుకుంటున్నారా? అయితే అప్పట్లో స్టార్ హీరో మహేష్ బాబు కూడా తన సినిమా టైటిల్ విషయంలో ఇలాంటి చిక్కులను ఎదుర్కొన్నారని మీకు తెలుసా? అవునండి.. 2010 విడుదలైన మహేష్ బాబు 'ఖలేజా' మూవీ టైటిల్ వివాదాన్ని ఎదుర్కొంది. అయితే ఈ సినిమా టైటిల్ ని ముందుగానే ఓ వ్యక్తి నిర్మాణ మండలిలో రిజిస్టర్ చేయించుకున్నారట. తీరా చిత్రబృందం టైటిల్ ను ప్రకటించి.. విడుదలకు సిద్ధమయ్యే సమయంలో ఆ వ్యక్తి తనతో ఉన్న ఆధారాలతో న్యాయస్థాన్ని ఆశ్రయించారు. సినిమా విడుదలను ఆపేస్తూ 'ఇంజెక్షన్' ఆర్డర్ జారీ చేయాలని కోర్టును కోరాడు. దీంతో అతడితో ఉన్న ఆధారాలన్నింటినీ పరిశీలించిన న్యాయమూర్తి ఒక నిర్ణయానికి వచ్చారు. అప్పటికే షూటింగ్ పూర్తయి.. సినిమాకు విడుదలకు సిద్ధంగా ఉండడంతో.. ఆపేయడం సరికాదుని ..చిత్రబృందం నుంచి నష్టపరిహారం కోరడం ద్వారా మీకు న్యాయం జరుగుతుందని అతడికి సూచించారు. దీంతో అతడు మనసు మార్చుకొని నష్టపరిహారం తీసుకోవడానికి సిద్ధమయ్యాడు. కోర్టులో వాదోపవాదనలు సమయంలో.. మీరు ఎంత నష్టపరిహారం కోరుకుంటున్నారు అని న్యాయమూర్తి అడగగా.. 10 లక్షలు అని చెప్పాడు. దీంతో న్యాయమూర్తి తుది తీర్పును భోజనం తర్వాత ప్రకటిస్తానని చెప్పారు. 10 లక్షలు ఇవ్వడానికి చిత్రబృందం కూడా సరేనని ఒప్పకుంది. అయితే భోజనం తర్వాత మళ్ళీ కోర్ట్ సెషన్ మొదలవగా.. అతడు మాట మార్చాడు. 10 లక్షలు కాదు 25 లక్షలు కావాలని డిమాండ్ చేశాడు. దీంతో మళ్ళీ వాదోపవాదనలు జరిగాయి. ముందుగా 10 లక్షలు అని చెప్పి.. ఇప్పుడు మళ్ళీ 25లక్షలు డిమాండ్ చేయడం పై వాదన జరిగింది. దీంతో న్యాయస్థానం .. ఈ పరిస్థితుల్లో ఈ కేసుపై పూర్తి విచారణ చేపట్టలేమని.. తుది నిర్ణయం తీసుకోలేమని తెలిపింది. పూర్తి ఆధారాలతో మళ్ళీ రండి.. అప్పటి వరకు సినిమా ఆగకుండా కోర్టు ఆపలేదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిటీషనర్ కంగు తిన్నాడు.. అత్యాశతో రావాల్సిన 10 లక్షలు పోయాయి. అటు సినిమా విడుదల కూడా అయ్యింది. ఆ తర్వాత నిర్మాతలు 'మహేష్ ఖలేజా' అంటూ సినిమాను రిలీజ్ చేశారు. రీసెంట్ గా తమిళ హీరో శివకార్తికేయన్ కూడా ఇలాంటి వివాదాన్ని ఎదుర్కొన్నారు. శివకార్తికేయన్ తన నెక్స్ట్ సినిమా పేరు పరాశక్తి అని అనౌన్స్ చేయగా.. విజయ్ ఆంటోనీ కూడా అదే పేరును తన సినిమాకు పెట్టారు. చివరికి శివకార్తికేయన్ ఆ టైటిల్ ని ఉపయోగించుకునేందుకు కోర్టు తీర్పునిచ్చింది.



# నడుము అందాలు చూపిస్తున్న ఐశ్వర్య..

లవ్ ఫెయిల్యూర్ మూవీతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది ఐశ్వర్య మీనన్. కేరళకు చెందిన ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా నడుము అందాలు చూపిస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. లవ్ ఫెయిల్యూర్ మూవీతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది ఐశ్వర్య మీనన్. కేరళకు చెందిన ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా నడుము అందాలు చూపిస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# భూ భారతితో భూ సమస్యలకు చెక్



## అవగాహన సదస్సులో కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూమికి సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, భూమికి సంబంధించిన రికార్డులు ఆన్లైన్ ఆఫ్ లైన్ ఉండటం కోసం ఆర్ఓఆర్ చట్టంలో దాదాపు 24 సవరణలు చేసి పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం బోథ్ మండలంలోని ధన్నూర్ (బి) గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి అర్హతలు తెలుసుకున్నారు. అంతకుముందు జాతీయ అవార్డు పొందిన కలెక్టర్ ను గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ధరణి పోర్టల్ తీర్చని అనేక సమస్యలకు భూభా-రతి చట్టం పరిష్కారం చేస్తుందని, జిల్లా స్థాయిలో సైతం అప్పీల్ కు అవకాశాలు ఉన్నాయని, ల్యాండ్ ట్రిబ్యునల్స్ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి భూదార్ కార్డులు అందిస్తామని, సాదాబైనామ సమస్యలు, అసైన్డ్ భూముల సమస్యలు త్వరలోనే పరిష్కరి-స్తామని అన్నారు. గ్రామ పరిపాలన అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, బోథ్ మండల స్పెషల్ ఆఫీసర్ వాజిత్, మండల తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ విస్తీర్ణ అధికారి, ఏపీవో, ఏపీఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో సత్తా చాటారు



- హెడ్ కానిస్టేబుల్ బిడ్డకు సివిల్స్‌లో 68వ ర్యాంకు
- 949 ర్యాంకు సాధించిన రాం టెంకి సుధాకర్...

**ఉట్నూర్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
హెడ్ కానిస్టేబుల్ కొడుకు సివిల్స్ ఫలితాల్లో 68వ ర్యాంక్ సాధించి జిల్లా వాసుల మన్ననలు పొందారు. ఉట్నూర్‌కు చెందిన జాదవ్ సాయి చైతన్య నాయక్ సివిల్స్ ఫలితాల్లో 68వ ర్యాంకు సాధించారు. ఈయన తండ్రి గోవిందావు హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తూ కుమారుడిని చదివించారు. చైతన్య మొదటి నుంచి సివిల్స్ లక్ష్యంగా చదివి ర్యాంకు సాధించారు. మండలవాసి సివిల్స్ సాధించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## యూపీఎస్సీలో ప్రతిభ చాటిన యువకుడు..

**కౌటాల, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలం బోదంపల్లి గ్రామంలోని రాం టెంకీ సోమయ్య-ప్రమీల దంపతుల కుమారుడు సుధాకర్ మంగళవారం యూపీఎస్సీ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచాడు. ఆల్ ఇండియా స్థాయిలో 949 ర్యాంక్ సాధించారు. సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేశాడు. హైదరాబాద్ గౌరీ దొడ్డి లోని గురుకులంలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన కారగ్ పూర్ ఐఐటీలో బీటెక్ పూర్తి చేశాడు. 2017 సంవత్సరంలో ఎమ్మెస్సీ కెమికల్ పూర్తి చేశాడు. 2018 సంవత్సరం నుండి యుపిఎస్సికి సన్నద్ధం అవుతున్నాడు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సుధాకర్ చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశాడు. ఎంతో కష్టపడి చదివి యుపిఎస్సి ర్యాంక్ సాధించడంతో బంధువులు, స్నేహితులు అభినందిస్తున్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**నిర్మల్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సభ్యులతో కలసి జిల్లాలో పర్యటించారు. సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన బృందంతో కలిసి తనిఖీ చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించి, ఎలాంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. తరువాత జామ్ గ్రామంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, వారికి అందుతున్న ఆహారంపై సమాచారం సేకరించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుని శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని, సోన్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అవసరమని అన్నారు. కడ్తాల్ గ్రామంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఆయన, పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అర్హులకూ చేరేలా చూడాలని రేషన్ డీలర్లకు సూచించారు. పంపిణీ చేసే బియ్యంలో పోషక విలువలు ఉన్నాయని చెప్పారు. అనంతరం బియ్యం నిల్వ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కమిషన్ సభ్యులు వి.ఆనంద్, ఆర్.శారద, ఎం.భారతి, బి.జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఈఓ పి.రామారావు, డిఎంహెచ్వో రాజేందర్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా సంక్షేమశాఖ అధికారులు శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, అంబాజీ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# ఆర్ఓఆర్ చట్టంతో రైతులకు మేలు

**సిర్పూర్ (యు), ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జైనూర్, సిర్పూర్ (యు) లింగాపూర్ మండలాల్లో రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ అంబేద్కర్ 134వ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. రికార్డులలో ఏమైనా చిన్న తప్పులు ఉన్న సవరించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ తీసుకురావడంతో రైతులకు మంచి జరుగుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై రాజస్వ మండల అధికారికి, ఆర్‌డిఓ జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవడం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వారసత్వ భూముల పట్టా మార్పిడి విషయంలో వారసులందరికీ నోటీసులు జారీ చేసి వారి వాంగ్మూలం ద్వారా నిర్ణీత గడువులోగా పట్టాలు పొందే అవకాశం ఉందని, ప్రతి రైతు భూభారతిలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి అవకాశం ఉందని, పార్ట్ బి లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. గతంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి లేకుండా పోయేసరికి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజలకు వారధిగా ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులు, టీచర్లను లైంగికంగా

# వేధించిన కీచక టీచర్ అరెస్ట్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 22 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలోని మావల ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఓ కీచక ఉపాధ్యాయుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం.. మావల ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ టీచర్‌గా పని చేస్తున్న గుండి శ్రీనివాస్ విద్యార్థులతో పాటు మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. బాధితులు షీ టీంకు ఫిర్యాదు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్లు తెలిపారు. కీచక టీచర్‌పై రెండు కేసులు నమోదు చేశామన్నారు.